TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 67 ఆదివారం, ఏప్రిల్ 05, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# ప్రభుత్వ బడుల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ

## ప్రైవేట్ మాదిరిగా రవాణా సౌకర్యం

**హైదరాబాద్ :** ప్రభుత్వం విఫలమైనందుకే తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థలకు పంపిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉన్నప్పటికీ నాణ్యత ఉండటం లేదన్న సీఎం రేవంత్ రెడ్డి, ఆరో తరగతి విద్యార్థులు మూడో తరగతి పుస్తకం చదవలేక పోతున్నారన్నారు. పట్టాలు తప్పిన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ప్రయత్నించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రవాణా సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. ఏఐ సునామీతో వైట్ కాలర్ ఉద్యోగాలు పోతున్నందున, ప్రత్యామ్నాయంగా మరిన్ని బ్లూ కాలర్ జాబ్‌లు సృష్టించాలన్నారు.వైట్ కాలర్ ఉద్యోగాలకు ప్రత్యామ్నాయంగా : విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై రూ.లక్ష 8 వేలు ఖర్చు చేస్తోందని, బడ్జెట్‌లో 8.3 శాతం నిధులు కేటాయించిందని సీఎం వివరించారు. అయితే విద్య అందరికీ అందుబాటులో ఉన్నప్పటికీ నాణ్యత లోపించిందని ముఖ్యమంత్రి అన్నారు. ఏఐ తుపానులో వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని, దేశ భవిష్యత్తు, ఆర్థిక వ్యవస్థ ప్రమాదం వైపు వెళ్తోందన్నారు. రాష్ట్రంలో ఏటా లక్ష 10 వేల మంది ఇంజినీరింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ, సర్టిఫికెట్‌కు తగిన అవగాహన ఉండటం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు."ఈ రోజుల్లో పిల్లలకు రెండేళ్లు రాకముందే తల్లిదండ్రులు పాఠశాలలకు పంపిస్తున్నారు. ప్రభుత్వ



పాఠశాలలో నర్సరీ, యూకేజీ, ఎల్‌కేజీ వ్యవస్థ లేదు. ఐదు సంవత్సరాలు నిండిన తర్వాత ఒకటో తరగతి నుంచే చేర్చుకుంటున్నారు. ఉపాధి హామీ కూలీల నుంచి కార్మికుల వరకు పిల్లల్ని నర్సరీ, ఎల్?కేజీ పంపించాలన్న తాపత్రయంతో వారు ప్రైవేట్ స్కూల్స్ వైపు ప్రయాణం చేస్తున్నారు.వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ప్రారంభించనున్నాం" - రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎంసర్వేలో ఏం తెలిసిందంటే? : ప్రభుత్వ పాఠశాలల్లోని ఆరో తరగతి విద్యార్థుల్లో మూడో తరగతి పుస్తకం చదవలేకపోతున్నట్లు సర్వేలో తేలిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఎక్కడ గాడి తప్పింది ఎలా విఫలమైందో రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలని ముఖ్యమంత్రి కోరారు. వెనకబాటుతనానికి కారణం చదువులేక పోవడమేనని, పేదరికం కాదని ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో తేలిందని సీఎం తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూళ్ల తరహాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రవాణా ఏర్పాట్లు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఇబ్రహీంపట్నంలో ఏవీఎన్ లేక్‌ఫీల్డ్ గ్లోబల్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు.ప్రపంచాన్ని శాసించే పరిస్థితి రావాలి : చదువుల కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేశంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలు వస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ మంచి విద్యా సంస్థ ఉన్నా, మన దేశానికి పిలుస్తామన్నారు. భారతదేశ యువత ప్రపంచాన్ని శాసించే పరిస్థితి రావాలని కిషన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏవీఎన్ విద్యా సంస్థల ఛైర్మన్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు."ఇతర దేశాలకు సంబంధించిన వారు ఇప్పటికే ఇండియాకు వచ్చి చదువుకుంటున్నారు. చాలా వరకు మధ్య తరగతి కుటుంబం అప్పు చేసి, ఆస్తులు అమ్ముకుని ఇతర దేశాలకు చదువు కోసం పంపిస్తున్నారు".

### మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో

## కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

**కేరళ :** దేశంలోని ఇతర ప్రాంతాలలో మైనారిటీలపై దాడి చేసే వ్యక్తులతో కేరళ ముఖ్యమంత్రి పినర యి విజయన్‌కు సంబం ధాలున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ఎన్నికల ప్రచారంలో శబరిమల అంశం గురించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడలేదని విమర్శించారు. బీజేపీ- ఎల్‌డీఎఫ్ మధ్య పొత్తు ఉందని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎల్‌డీఎఫ్‌లో ఎవరూ ఉండరని పేర్కొన్నారు. సీపీఎం పార్టీ తన ప్రధాన సిద్ధాంతంపై రాజీ పడుతోందని విమర్శించారు. కేరళలోని అలప్పుజలో జరిగిన బహిరంగ సభలో ఈ మేరకు ఎల్‌డీఎఫ్, బీజేపీపై రాహుల్ మండిపడ్డారు.మేము విభేదించే భావజాలానికి అండగా లెఫ్ట్ ఫ్రంట్ : రాహుల్అలాగే తనతో వేదిక పంచుకున్న మాజీ సీపీఎం నాయకుడు జి. సుధాకరన్ గురించి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. "ఈ వేదికపై ఒక మాజీ సీనియర్ వామపక్ష నాయకుడు (సుధాకరన్‌ను ఉద్దేశించి) ఉన్నారు. ఆయన ఇక్కడ కూర్చోవడానికి ఒక కారణం ఉంది. ఆయన ఆలోచనలు అకస్మాత్తుగా మారిపోలేదు. ఒక రాజకీయ పార్టీలో చాలా ఏళ్లు పనిచేశారు.



సుధాకరన్ అవకాశవాదంతో ఇక్కడికి కాలేదు. ఎల్‌డీఎఫ్‌లో ఏదో మార్పు జరగడం వల్లే ఇక్కడ ఉన్నారు. ఎల్‌డీఎఫ్ చాలా ఏళ్లుగా మాకు ప్రత్యర్థిగా ఉంది. మేము వారితో పోరాడాం. ఇకపైనా పోరాడుతూనే ఉంటాం. కానీ చాలా ఏళ్లుగా మేము విభేదించే కొన్ని భావజాలాలకు వారు అండగా నిలబడ్డారు. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.'బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, సీపీఎం మధ్య ఉన్న బంధం ప్రజలకు తెలుసు'ఎల్‌డీఎఫ్‌ను ఒక అదృశ్య హస్తం (బీజేపీ, మోదీని ఉద్దేశించి) నడిపిస్తోందని, అదే సీపీఎంలోని నాయకులను, కార్యకర్తలను కలవరపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ అదృశ్య హస్తం మతతత్వమైనదని విమర్శించారు.

### క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం

## బీఆర్ఎస్ కైవసం

■ ఖానాపూర్ ఎన్నిక వాయిదా


**హైదరాబాద్, ఏప్రిల్ 4:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి ఎంతో ఉత్కంఠ రేపిన మూడు మున్సిపాలిటీల్లో రెండింటి లెక్క తేలింది. క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు అన్ని రకాల ప్రయత్నాలు చేశాయి. కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకునేందుకు ఏం చేయాలో అవన్నీ చేశాయి. కొనుగోళ్లు, కిడ్నాప్‌లు, కేసులు, ధర్నాలు, నిరసనలతో రాజకీయాన్ని రక్తికట్టించాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన ఫిబ్రవరిలోనే జరగాల్సిన ఈ 3 మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక.. దాదాపు నెలన్నర తరువాత ఎట్టకేలకు నేడు(శనివారం) జరిగింది. ఈ ఎన్నికల్లో రెండు మున్సిపాలిటీలను ప్రతిపక్ష బీఆర్ఎస్ కూటమి కైవసం చేసుకోగా.. ఖానాపూర్‌లో ఇంకా టెన్షన్ వాతావరణమే నెలకొంది.క్యాతనపల్లి బీఆర్ఎస్-సీపీఐ కైవసం.మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్-సీపీఐ కూటమి కైవసం చేసుకుంది. చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ గుడిసెల సంధ్యారాణిని ఎన్నుకోగా.. వైస్ చైర్ పర్సన్‌గా సీపీఐ అభ్యర్థి సరితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరోవైపు సరిపడా బలం లేని కారణంగా చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉంది.క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడానికి 13 మంది సభ్యుల మద్దతు అవసరం. ఇక్కడ బీఆర్ఎస్-సీపీఐ లకు 14 మంది




సభ్యుల బలం ఉంది. ఎక్స్‌అఫిషియో సభ్యులతో కలిపి కాంగ్రెస్‌కు 10 మంది మద్దతు ఉంది. దీంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి అవసరమైన మెజారిటీ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికకు దూరంగా ఉంది.ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్-బీజేపీ కైవసం.. ఇబ్రహీంపట్నంలోనూ ఇదే సీన్ రిపీట్ అయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీతో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డిని ఎన్నుకోగా.. వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ అభ్యర్థి శ్యామలను ఎన్నుకు న్నారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో మాత్రం ఇంకా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. బీజేపీ కూటమి - కాంగ్రెస్ మధ్య వివాదం నేపథ్యంలో ఖానాపూర్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక రేపటికి(ఆదివారం) వాయిదా పడింది. ఈ మేరకు అధికారులు ప్రకటన విడుదల చేశారు.

### బుషెహర్ అణుకేంద్రం

## లక్ష్యంగా దాడి



**ఇరాన్, ఇజ్రాయెల్:** అమెరికా మధ్య యుద్ధం 36వ రోజుకు చేరినా, ఇప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. రెండు వర్గాలు పరస్పరం భీకర దాడులు చేసుకుంటున్నాయి.బుషెహర్ అణు కేంద్రానికి సమీపంలో వైమానిక దాడి జరిగిందని ఇరాన్ అణు సంస్థ శనివారం వెల్లడించింది. ఈ దాడిలో ఒక గార్డు మృతి చెందగా, పక్కనే ఉన్న భవనం దెబ్బతిందని పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి ఈ అణుకేంద్రంపై దాడి జరగడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం.సౌదీలోని అమెరికన్ రాయబార కార్యాలయంపై ఇరాన్ క్షిపణిదాడులు చేసింది. దీంతో అమెరికన్ ఎంబసీలోని మూడు అంతస్తులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ దాడుల్లో కువైట్?లోని అమెరికన్ స్థావరంలో ఉన్న చినూక్ హెలికాప్టర్ ధ్వంసమైంది.

## బాసర ఆలయ అభివృద్ధి

### అద్భుతంగా ఉండాలి

**- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**


**హైదరాబాద్, ఏప్రిల్ 4:** బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(శనివారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు



జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

### ప్రైవేటు వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ భూములు

## దోచుకుంటున్నారు



**వరంగల్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొళ్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్ మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు ఈటల.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

### తెలంగాణ వైఫల్యాలే కేరళలో

## చెబుతారా

**హైదరాబాద్ :** కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారతీయ జనతా పార్టీపై చేస్తున్న విమర్శలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేరళకు వెళ్లి లేని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని ఆయన మండిపడ్డారు.



తెలంగాణలో ఏ ఒక్క హామీని కూడా సరిగ్గా నెరవేర్చని రేవంత్‌రెడ్డి, కేరళలో ఏ మొహం పెట్టుకొని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విధంగానైతే అబద్ధపు మాటలతో ప్రజలను నమ్మించారో, ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా అదే బాటలో నడుస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శిం చారు. బీసీలకు బీజేపీ అన్యాయం చేసిందని రేవంత్ అనడం సరికాదని, అసలు దశాబ్దాల కాలంగా బీసీల సంక్షేమాన్ని విస్మరించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. బీసీల కోసం కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలైపోయాయని కేరళలో రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, భవిష్యత్తులో మన రాష్ట్రంలో కూడా ఇలాగే మాయమాటలు చెబుతారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, పొరుగు రాష్ట్రాల్లో గొప్పలు చెప్పు కోవడం ప్రజలను వంచించడమేనని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ వైఫల్యాలను కపి పుచ్చుకోవడానికే రేవంత్ ఇలాంటి తప్పుడు ఆరోపణలుచేస్తున్నారనికిషన్‌రెడ్డిస్పష్టం చేశారు.

### అమరావతిపై చంద్రబాబు నజర్

## రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అధికారులను మరియు నిర్మాణ సంస్థల ను ఆదేశించారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో కలిసి ఆయన ఒక ముఖ్యమైన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాజధానిలో సుమారు రూ. 57,821 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రాజధానిలో అతి ముఖ్యమైన అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి భవనాలతో పాటు రోడ్లు, డ్రైనేజీ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. గతంలో ఆగిపోయిన పనులకు సంబంధించి ఉన్న సమస్యలన్నీ పరిష్కారమ య్యాయని, సీఆర్డీఏ ఇప్పటికే కొత్త టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులను అప్పగించి ందని ఈ సమావేశంలో చర్చించారు. పనుల వేగం పెంచేందుకు ప్రస్తుతం ఉన్న 20 వేల మంది కార్మికుల సంఖ్యను మరింత పెంచుకో వాలని ముఖ్యమంత్రి సూచించారు.నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మాట్లాడిన ముఖ్యమం త్రి, రాజధాని నిర్మాణాన్ని కేవలం ఒక కాంట్రాక్ట్ పనిలా చూడవద్దని కోరారు. ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మిస్తూ మీరు చరిత్రలో భాగస్వాములు అవుతున్నారని, దీనిని ఒక గొప్ప అవకాశంగా భావించాలని అన్నారు. అమరావతిని భవిష్యత్ తరాల కోసం ఒక 'ఫ్యూచర్ సిటీ'గా మార్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. నిర్మాణాల్లో అత్యాధునిక సాంకేతికతను మరియు గ్రీన్ ఎనర్జీని ఉపయోగించాలని సూచించారు.ప్రతి పనిలోనూ నాణ్యత చాలా ముఖ్యమని, అందులో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని చంద్రబాబు నాయుడు గారు హెచ్చరించారు. వారం మరియు నెలవారీ లక్ష్యాలను పెట్టుకుని పనులు పూర్తి చేయాలని, ముఖ్యంగా వర్షాకాలం రాకముందే కీలక పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తక్కువ ఖర్చుతో అద్భుతమైన ఫలితాలు వచ్చేలా వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని ఆయన నిర్మాణ సంస్థలకు దిశానిర్దేశం చేశారు.

# యేసు క్రీస్తు ప్రేమ ను సమాజానికి చాటి చెప్పేదే రన్ ఫర్ జీసస్

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.**
**- యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం లో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి.**










**సంగారెడ్డి,ఏప్రిల్ 04, మన మహతి న్యూస్ :**ఈస్టర్ సందర్భం గా సంగారెడ్డి పట్టణం లో యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంగారెడ్డి పట్టణం లోని ఓల్డ్ బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం నుండి మొదలుకుని పోతీ రెడ్డి పల్లి చౌరస్తా వరకు అక్కడి నుండి సిఎస్ఐ చర్చ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కీర్తనలు పాడుతూ, నృత్యాలు చేస్తూ క్రీస్తు ను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ యేసు పునరుత్థానం ను స్మరించుకుంటు , యేసు ప్రేమను ఈ సమాజానికి తెలుపడానికి రన్ ఫర్ జీసస్ దోహదపడుతుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కూన సంతోష్ లతో పాటు యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం. నాయకులు.రూబీ న్ రెడ్డి, ప్రవీణ్, సునీల్ నిర్మల్ కుమార్, మధు మోహన్, సునీల్ జై కుమార్,.పాస్టర్ లు రెవరెండ్ జార్జ్ ఎబినైసర్, రెవరెండ్ మధు కుమార్, రెవరెండ్ జాన్ పీటర్, సత్యానంద్, సత్య పాల్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి జిల్లా పర్యటన

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** ఏప్రిల్ 4 వ తేది శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పర్యటనలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా బి.ఆర్.ఎస్. నాయకులు కే.వి రమణ కలిశారు.ఈ సందర్భంగా 2026 డిసెంబర్ నెలలో జరగబోవు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఏనుగుల రాకేష్ రెడ్డి తో చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం విస్తృతంగా పనిచేస్తామని స్థానికంగా ఉన్న యువ గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయించడం తద్వారా బిఆర్ఎస్ పార్టీ తరపున రాకేష్ రెడ్డి గెలుపుకై పని చేయగలమని వారికి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కే.వి.రమణ,గాడిద దామోదర్,చీకటి ప్రసాద్,సిద్దిల రవికుమార్,కాకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# సంగారెడ్డి జిల్లా పోలీసుల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం.

**- క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి -- జిల్లా ఎస్పీ.**
**- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి -- ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**







**సంగారెడ్డి,ఏప్రిల్ 04,మన మహతి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పోలీసు అధికారుల నుండి హోంగార్డుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే పోలీసులకు ఈ విధమైన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో వందకు పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని పేర్కొంటూ, అందరూ క్రీడా స్ఫూర్తితో పోటీపడి మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లకు ఎంపిక చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం తో పాటు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.జిల్లా పోలీసు కార్యాలయం, సంగారెడ్డి

# ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా పేద విద్యార్థులను ఉన్నత చదువుకు దూరం చేసే కుట్ర

**- పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప.**



**మన మహా తినేసి ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోతే విద్యార్థులతో వసూలు చేసుకోవచ్చు అన్న తీర్పుపై పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు తాయప్ప మాట్లాడుతూ తీర్పును పునర్ సమీక్షించుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పక్షాన ఆలోచించి వారిని విద్యకు దూరం చేయవద్దని అన్నారు ప్రభుత్వానికి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఇవ్వడం ఇష్టం లేక హైకోర్టు ద్వారా చెప్పించిందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో 15% కేటాయిస్తామని చెప్పింది. తెలంగాణ ప్రభుత్వం వేసిన విద్య కమిషన్ 18 శాతం నిధులు కేటాయించాలని చెప్పింది కానీ ప్రభుత్వం కేవలం 8.2 శాతం మాత్రమే విద్యకు నిధులను మాత్రమే కేటాయించిందని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు పోలే నరేందర్ వీఆర్ఎస్ వి భరత్ బాబు తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 16 వార్డులో జోరుగా పట్టణ ప్రణాళిక పనులు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు,మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రోజు వార్డు పరిధిలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ముల్లకంపలు, చెత్తాచెదారం ,తొలగించినట్లు వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు.ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ... వార్డ్ పరిధిలోని అన్ని రహదారుల వెంబడి మున్సిపాలిటీ జెసిబిడ సిబ్బందితో చెత్తాచెదారం తొలగించి, రోడ్డు ఇరువైపుల ఉన్న ముళ్ళకంపాలను తొలగించి వార్డ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్యం మీద అవగాహన పెంచుకొని చెత్తను బయట పారేయకుండా చెత్త వాహనంలోనే చెత్తను వేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది చెన్నకేశవులు, మారెప్ప, వార్డ్ ఆఫీసర్ విష్ణుప్ప, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, వల్లి దిన్ , ప్రవీణ్ కుమార్ , కాలుద్దీన్ ఉమర్, ఆనంపల్లి రమేష్, కే.ప్రవీణ్ కుమార్, వల్లంపల్లి మధు, ప్రవీణ్ కుమార్, గఫర్, అంబదాస్ రావు, అత్తర్, అజీజ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి




**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. జక్లేర్ ఉపమండల హిందూ సమ్మేళన కమిటీ కోశాధికారి రాఘవేందర్ గౌడ్. హిందూ సమాజాన్ని చైతన్యపరిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలుపాలని ఉద్దేశంతో జక్లేర్ లో ఏప్రిల్ 5న జరుపబోయే హిందూ మహాసమ్మేళనాన్ని జక్లేర్ ఉప మండలంలోని గుడిగండ్ల, జవలాపూర్ మాధన్ పల్లి, సామాన్ పల్లి, రామసముద్రం, జక్లేర్, మంతన్ గౌడ్, గొల్లపల్లి, టేకులపల్లి,కాచివార్, నర్సిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేలన కమిటీ కోశాధికారి రాఘవేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ నాయకులు నర్సిరెడ్డి కావలి వెంకటేష్, రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్,విష్ణు వర్ధన్ రెడ్డి,వీరేశ్వర్ రెడ్డి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నార

# అగో జగ్గన్న అంటూ చిన్నారుల కేరింతలు. స్కూల్ బస్సు ఎక్కి ఆప్యాయంగా వాళ్ళతో ముచ్చట్లు పెట్టిన జగ్గారెడ్డి.

**సంగారెడ్డి, ఏప్రిల్ 04,మన మహతి న్యూస్ :**నేను మీకు ఎలా తెలుసు అంటూ జగ్గారెడ్డి అడగ్గా.. "రీల్స్ లో మిముల్ని చూస్తాం"అంటూ సమాధానం ఇచ్చిన పిల్లలురీల్స్ లో ఏం చూస్తారు అని జగ్గారెడ్డి అడగ్గా.మీరు అందరికీ హెల్ప్ చేసే వీడియోలు, రామ్ మందిర్ లో భజన చేసే వీడియోలు, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల వీడియోలు చూస్తా"మని పిల్లలు ఉత్సాహంగా చెప్పారు.పటాన్ చెరులోని పెట్రోల్ బంకు వద్ద జరిగిన సన్నివేశం!ఈ పిల్లలు వెలిమెల, పాటి, పోచారం, ఇస్నాపూర్, పటాన్ చెరు ప్రాంతాలకు చెందిన వారు.జగ్గారెడ్డి తమ వద్దకు వచ్చి, బస్సు ఎక్కి మాట్లాడటంతో చిన్నారుల సంతోషం







# మక్తల్. లో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్. మండల.కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో సుమారు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు అంజన్, సత్యనారాయణ, కొండయ్య మరియు కంటి వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.



## కున్సీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతం



**మన మహతి. న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.క్రిష్ణ మండలం కున్సీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సోంనాథరెడ్డి దంత వైద్యులు వారి ఆధ్వర్యంలో వారి వైద్య బృందం చేత ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంట్లాడిన గ్రామ సర్పంచ్ ఎం సురేష్, ఉపసర్పంచ్ యూ రాము బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన కన్న తల్లి దండ్రులను సొంత ఉరిని మర్చిపోరాదనే మాట ఏదైతే ఉందొ అదే స్పూర్తితో డాక్టర్ సోంనాథ్ రెడ్డి సొంత గ్రామ నికి సేవా చేయాలి గ్రామ విద్యార్థులకు ప్రజలకు మంచి ఆరోగ్యం ఇవ్వాలనే లక్షంతో ఈ ఉచిత శిబిరం నిర్వహించరాని ఆరోగ్వేమే మహా భాగ్యం అని వారిని ఆదర్శశీగా తీసుకొని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు.గ్రామ పుర ప్రముఖులు విశ్రాంత ఉపాధ్యాయులు డి రాంచందర్ మాస్టర్, సుభాష్ గౌడ సోంశేఖర్ గౌడ్, శరణు గౌడ్, వెంకటరెడ్డి గౌడ నాగిరెడ్డి గౌడ, పి చిన్న శరణుగౌడ, జనార్దన్ ఉమ్మడి పాఠశాలల ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గిరిజన హాస్టళ్ల మౌలిక సదుపాయలకి గిరిజన ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

**- సత్తుపల్లి ఎమ్మెల్యే ఆదేశాలు**



**మన మహతి న్యూస్ సత్తుపల్లి**
గిరిజన శాఖ ఇంజనీరింగ్ ఆధ్వర్యములో రుద్రాక్షపల్లిలో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే.అనంతరము నియోకవర్గములోని గిరిజన హాస్టల్లలో మెరుగైన వసతుల కోసము మరియు గిరిజన అవసల్లో విద్యా, వైద్యము, రోడ్ల కోసము ప్రతిపాదనలు సిద్ధము చేయాలనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ని ఆదేశించిన ఎమ్మెల్యే, ఆదేశాలతో హుటాహుటిన సత్తుపల్లిలోని గిరిజన హాస్టల్లను సందర్శిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఉప ఇంజనీర్ బాపనయ్య, సహాయ ఇంజనీర్ యశ్వంత్, స్థానిక ప్రజ ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక వాస్తవికతను పట్టించుకోని న్యాయవ్యవస్థ తీర్పు: పిడిఎస్ యూ



**మన మహతి న్యూస్ కొత్తగూడెం, ఏప్రిల్ 4:**
స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై తెలంగాణ హైకోర్టు చేసిన వ్యాఖ్యలపై పిడిఎస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పేద విద్యార్థులపై అదనపు భారం మోపేలా ఈ నిర్ణయం ఉందని విమర్శించింది.హైకోర్టు తాత్కాలికంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేసేందుకు అనుమతి ఇవ్వడం, ప్రభుత్వ బాధ్యతను పేదలపై నెట్టివేయడమేనని పేర్కొంది. నాలుగేళ్లుగా సుమారు రూ.8,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపింది.ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ఉన్నత విద్యలో కీలకమని, దీనిని నిర్లక్ష్యం చేయడం అన్యాయమని పిడిఎస్ యూ పేర్కొంది.ఈ సందర్భంగా వెంటనే బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థుల నుంచి ఫీజు వసూళ్ల అనుమతిని రద్దు చేయాలని, ఫీజు బకాయిల కారణంగా పరీక్షలు, సర్టిఫికెట్లు నిలిపివేయడంపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో సమయానికి చెల్లింపులకు చట్టబద్ధ హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది.పేద విద్యార్థులు చదువు ఆపాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరించింది.

## భద్రగిరి మార్ట్ సరఫరాల్లో నాణ్యత, సమయపాలన అవసరం: ఐటీడీఏ పీవో బి. రాహుల్






**మన మహతి న్యూస్ భద్రాచలం, ఏప్రిల్ 4:**
ఎస్హెచ్జీ, గిరిజన మహిళలకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్లో నిత్యవసర సరుకులకు భారీ డిమాండ్ ఉన్న నేపథ్యంలో సరఫరాదారులు నాణ్యతతో పాటు సమయానికి సరుకులు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు.
శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సరఫరాదారులు, వ్యవసాయ శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిల్లెట్ బిస్కెట్లు, సబ్బులు, నెయ్యి, పచ్చళ్ళు, తృణధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులకు వినియోగదారులు మంచి స్పందన చూపుతున్నారని తెలిపారు. డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యత తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.వ్యవసాయ అధికారులు రైతుల నుండి సేంద్రియ పంటలను సేకరించి మార్ట్కు అందించేలా చర్యలు తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేస్తే భద్రగిరి మార్ట్ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సమావేశంలో పలు అధికారులు, ఎస్హెచ్జీ మహిళలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై సమీక్ష. అధికారులకు జగ్గారెడ్డి, నిర్మల కఠిన ఆదేశాలు.





**సంగారెడ్డి, ఏప్రిల్ 4, మన మహతి న్యూస్ :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సంగారెడ్డి నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకూడదని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి, నిర్మల అధికారులు ఆదేశించారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని రామ్ నగర్లో జగ్గారెడ్డి నివాసంలో మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరాలో ఉన్న ఇబ్బందులను స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న జగ్గారెడ్డి, నిర్మల వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరా అత్యవసర అంశమని, అనుమతుల కోసం ఎదురు చూడకుండా అధికారులు స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అత్యవసర అవసరాల కోసం రూ.71 లక్షలు, మిషన్ భగీరథలో శాశ్వత పనుల కోసం రూ.3.70 కోట్ల ప్రతిపాదనలు అధికారులు సమర్పించారు. ఈ నిధులను కలెక్టర్, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని జగ్గారెడ్డి తెలిపారు.మండలాల వారీగా పరిస్థితి:కంది, సంగారెడ్డి మండలాల్లో పైప్లైన్ మరమ్మతులు, ఓవర్ హెడ్ ట్యాంకుల కోసం రూ.2.9 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం కాగా, అత్యవసర పనులకు రూ.18 లక్షలు అవసరమని అధికారులు వివరించారు.కొండాపూర్ మండలంలో అత్యవసరంగా రూ.10 లక్షలు అవసరమని, శాశ్వత పనులకు రూ.80 లక్షల ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. మంసాన్పల్లి గ్రామానికి నీటి సరఫరా కోసం మునిదేవునిపల్లిలో సంప్ నిర్మాణం ప్రతిపాదించారు.సదాశివపేట మండలంలో అత్యవసరంగా రూ.15 లక్షలు అవసరమని, నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో బోర్లు, మోటార్ల కోసం రూ.62 లక్షల ప్రణాళికలు రూపొందించారు.మున్సిపాలిటీల్లో సమస్యలు:సదాశివపేట మున్సిపాలిటీలో 26 వార్డుల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరుగుతోందని, 221 బోర్లలో 30 బోర్లు పూర్తిగా ఎండిపోయాయని అధికారులు తెలిపారు. అవసరమైన చోట్ల వెంటనే కొత్త బోర్లు వేయాలని జగ్గారెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసరంగా బోర్ ఏర్పాటు చేయాలని సూచించారు. తక్షణ అవసరాల కోసం రూ.30 లక్షలు కావాలని కమిషనర్ కోరగా, నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో రోజుకు 2 మీణ నీరు తక్కువగా వస్తుండటంతో సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ నుండి బల్క్ వాటర్ సప్లై పెంచాలని, ఫ్లో మీటర్ వెంటనే ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి సూచించారు.మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జగ్గారెడ్డి, నిర్మల స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ను కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు.







**సంగారెడ్డి, ఏప్రిల్ 04,మన మహతి న్యూస్:**
సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు, ముఖ్యంగా రైతుల సమస్యలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారిని కలిసి పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే గారు కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు ఇవి–భూముల కేటాయింపు ప్రక్రియ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. భూములు కోల్పోవడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటోందని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ, ప్రస్తుతం అదే భూములను పేరుతో దీజ వర్గాల నుంచి తీసుకుంటున్నారని ఆరోపించారు.కొంతమంది వ్యక్తులకు అనుకూలంగా భూముల కేటాయింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.
ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో గ్రామాల అభివృద్ధి, అవసరాల కోసం భూములు లేకపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇసుక మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుందని, దీనిని నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తూ, వెంటనే కట్టడి చేయాలని కోరారు. అదనంగా,చిమ్నాపూర్ గ్రామ ప్రజల భూ సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.సైదాపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.కంది మండలం బేగంపేట గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, అక్రమాలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు తెలిపారు.

## సంగారెడ్డిలో CMRF చెక్కుల పంపిణీ -- 127 మందికి రూ.33.49 లక్షల సహాయం.












**సంగారెడ్డి, ఏప్రిల్ 04,మన మహతి న్యూస్ :**సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కంది మండలం 17 మంది, కొండాపూర్ మండలం 27 మంది, సంగారెడ్డి టౌన్ 13 మంది, సంగారెడ్డి మండలం 6 మంది, ఇతర ప్రాంతాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,72,200 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.
అంతకు ముందు సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ.11,60,500 విలువైన చెక్కులు అందజేశారు. మొత్తంగా 127 మంది లబ్ధిదారులకు రూ.33,49,000 విలువైన జవీ=ఖీ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో రికార్డు స్థాయిలో జవీ=ఖీ చెక్కులు అందజేశామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికీ కట్టుబడి ఉంటామని అన్నారు.మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సహకారంతో చెక్కులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో రూ.60 వేలకంటే ఎక్కువ సహాయం అందడం లేదని, గతంలో లక్ష రూపాయల వరకు చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు. అర్హులైన వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎచీ+ాం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీగ్రాుజ కొండల్ రెడ్డి, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, మల్లాగౌడ్, శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం గ్రామంలో దాహం కేకలు - నాలుగు రోజులుగా నిలచిపోయిన మంచినీటి సరఫరా

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.5**

ఏ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది డైరెక్ట్ పంపింగ్ స్కీం ద్వారా సరఫరా కావాల్సిన మంచినీరు గత నాలుగు రోజులుగా అందక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారువేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో నీటి అవసరం పెరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుగ్రామంలో ఉన్న పైప్‌లైన్ ద్వారా అందే తాగునీరు నిలిచిపోవడంతో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. చిన్నపిల్లలు,వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.కొన్ని కుటుంబాలు తాగునీటి కోసం బోర్ల,పై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారువేసవి దృష్ట్యా గ్రామీణ



ప్రాంతాల్లో తాగునీటి సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ రామచంద్రాపురం గ్రామంలో మాత్రం సమస్యను పట్టించుకునే వారు లేరని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డైరెక్ట్ పంపింగ్ స్కీంను పునరుద్ధరించి గ్రామానికి నిరంతరంగా తాగునీటి సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సరఫరా పునఃప్రారంభించకపోతే గ్రామస్థులతో కలిసి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని సంఘాలు హెచ్చరించారు.

# పదోన్నతులు బాధ్యతలను పెంచుతాయి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**పదోన్నతులు ఉత్సాహంతో పాటు బాధ్యతలను పెంచుతాయని ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. నర్వ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మన్యం ఎస్సైగా పదోన్నతి పొందగా, శనివారం ఎస్పీ కార్యాలయంలో ఆయన భుజానికి స్టార్ను అలంకరించి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్లో పోస్టింగ్ ఇచ్చారు. స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించి, బాధ్య తాయుతంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు.

# హన్మకొండ నయీమ్ నగర్ లో లెన్స్ కేర్ ఆప్టికల్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 4,మహతి న్యూస్ ప్రతినిధి :-**

హనుమకొండ నయీమ్ నగర్ లెన్స్ కేర్ ఆప్టికల్స్ షాప్ సామాన్య ప్రజల కంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజల సౌలభ్యం కోసం గత 10 సంవత్సరాల అనుభవం గల ఆప్తమాలజిస్టులు మరియు ఆప్టికల్ కేర్ లో అనుభవమున్న బోడ రాజునాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన లెన్స్ కేర్ ఆప్టికల్స్ ప్రారంభించుకోవడం చాలా సంతోషదాయకమని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్ లాల్ తెలిపారు. పేద వర్గాలను దృష్టిలో పెట్టుకొని కంటి సమస్యలు ఎదుర్కొనే పేద ప్రజలందరికీ అత్యంత సరసమైన ధరలకే కంటి అద్దాలను అందుబాటులో తేవడమే ధ్యేయంగా పనిచేస్తామని,సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్థికంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా లెన్స్ కేర్ యాజమాన్యం ఒక బాధ్యతగా తీసుకొని వివిధ రకాల కంటి అద్దాలను మీ ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉందని బోడ రాజునాయక్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా. జి.రాజునాయక్, 52వ డివిజన్ అధ్యక్షులు తడక సుమన్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధి అశ్విన్ రాథోడ్, నాయక్ కార్ వాష్ యజమాని నరసింహ నాయక్, కార్పొరేటర్ రవి నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజునాయక్, ఇనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ గానిపాక విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి బిక్షపతి నాయక్, విజయ్, డా. వెంకట్, డా. వెంకటేశ్వర్లు, సుమన్, సరస్వతి ఎంటర్ప్రైజెస్ భద్రా నాయక్, రాజునాయక్, నాగరాజు, అశోక్, నవీన్, దేవేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు....

# మండల లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన తిరువూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.సింధూర



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విసన్నపేట న్యూస్,ఏప్రిల్.5**

విసన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి లో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మండల లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.సింధూర అనంతరం తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి.జనార్ధనరావు అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో న్యాయ సేవ సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు విరివిగా చేపడుతున్నామని,ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు,సీనియర్ న్యాయ వాదులు ఎ.ప్రభాకర రెడ్డి,ఆర్.శ్రీనివాసరావు,వాకదాని.లక్ష్మీ నారాయణ,యం. రాంమోహన్ రాజు, ఏ.అంజనరెడ్డి,షేక్ గౌసుద్దీన్.కె.రాంబాబు,ఆర్.నాగరాజు,షేక్ సుభాని,సిహెచ్.హేమంత్ కుమార్,బి.నవీన్,యం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన - రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విజయవాడ న్యూస్,ఏప్రిల్.5**



తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) వారిని విజయవాడలో వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు.

# పునరుత్థాన మహిమతో కొత్త ఆశలు -- సంగారెడ్డి ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన కందుకూరి అనుష కృష్ణ

**సంగారెడ్డి, ఏప్రిల్ 04,మన మహతి న్యూస్ :**సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పండుగ సందర్భంగా కందుకూరి అనుష కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభువైన యేసు క్రీస్తు మూడో దినమున పునరుత్థానం పొందిన ఈ పవిత్ర దినం, మానవాళికి ఆశ, విశ్వాసం, ప్రేమకు ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. చీకటి తర్వాత వెలుగు వచ్చినట్లే, కష్టాల తర్వాత విజయమే వస్తుంది అని పేర్కొంటూ, ఈస్టర్ పండుగ ప్రతి మనిషి జీవితంలో కొత్త ఆరంభాలకు నాంది పలుకుతుందని తెలిపారు. మూడో దినమున తిరిగి లేచినాడు అనే పవిత్ర సందేశం ప్రతి ఒక్కరిలో ధైర్యాన్ని నింపుతూ, ఎలాంటి కష్టాలు ఎదురైనా ఆశను కోల్పోవద్దని బోధిస్తుందని అన్నారు. ఈస్టర్ పండుగ ద్వారా ప్రపంచానికి ప్రేమ, త్యాగం అనే మహోన్నత విలువలు తెలియజేయబడ్డాయని, ప్రేమ మరియు త్యాగమే




ఈస్టర్ యొక్క అసలు సందేశం. అని అనుష కృష్ణ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విలువలను తమ నిత్యజీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఆశీర్వాదాలుఈ పవిత్ర దినాన సందర్భంగా దేవుని కృపతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో నిండిపోవాలని, సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. దేవుని కృప ఉన్న చోట ఆశ ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అని పేర్కొంటూ, సృష్టికర్త అయిన పరలోక తండ్రిని స్మరించుకుంటూ, ప్రభువైన యేసు క్రీస్తు పునరుత్థాన మహిమను జ్ఞాపకం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి శాంతి, ప్రేమ, ఆనందం నిండాలని ప్రార్థిస్తూ ఆయన తన సందేశాన్ని తెలిపారు.

# వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, మాజీ డైరెక్టర్ గానిపాక విజయ్ కుమార్, లావుడియా రాజు నాయక్.



**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 4 మహతి న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ జిల్లా బి ఆర్ ఎస్ హంటర్ రోడ్ పార్టీ కార్యాలయంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలవా బొకేలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, ఇనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ విజయ్ కుమార్, రెండోవ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు బిక్షపతి, ప్రశాంత్, మోహన్ నాయక్, అజ్మీరా వెంకటేష్ నాయక్, కళ్యాణ్, రమేష్, శివ, రాజు, మొగిలి, మురళి, రాజేందర్, మొదలైన ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు...

# గంపలగూడెం మండల పరిధిలో - ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెట్టిన రెవెన్యూ ఫిర్యాదులను పరిష్కరించండి

**- పేదల భూములను అగ్రవర్ణ బడా కబ్జాదారులకు!**
**- దోచిపెడుతున్న వీఆర్వో ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకొని!**
**- కొంతమంది అవినీతికి పాల్పడుతున్న వీఆర్వో ఆర్ ఐ లు!**
**మాట వింటూ కబ్జాదారులకు సహకరిస్తున్న తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి!**
**- మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.5**

గంపలగూడెం మండల పరిధి గ్రామాలలో పేద సన్నకారు రైతులు గత కొంతకాలం నుంచి రెవెన్యూ మండల కార్యాలయాలు చుట్టూ కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ తిరిగిన స్పందించని మండల తాసిల్దార్ విఆర్వోలు.

చివరికి మరల తిరుగుడు రెవెన్యూ డివిజనల్ అధికారి వద్దకే గంపలగూడెం మండల రెవెన్యూ సమస్యలు.

గంపలగూడెం మండలం కనుమూరు గ్రామాన్ని ఉదాహరణకు తీసుకుంటే దోమందుల మనోహర భర్త లక్ష్మణ చారి మీరు ఇరువురు కొంత భూమిని సాగు చేసుకుంటే ప్రభుత్వం వారు లక్ష్మణాచారి పేరు ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం భర్త




మరణాంతరం వీరు భూమి పక్కనే ఉన్న అగ్రవర్ణ బడా రైతులు కబ్జాదారులు ఒక దళిత మహిళ భూమిని కబ్జా చేశారు గత వైసిపి ప్రభుత్వం నుంచి ఆ ఏరియా వీఆర్వో అయినా ప్రభాకర్ రెడ్డి చుట్టూ తిరుగుతూనే ఉన్న ఆ గ్రామంలో అగ్రవర్ణ భూకబ్జాదారులకు సహకరిస్తూ ఈ పేద దళితురాలు భూమిని వారికి దోచి పెట్టాలని దురుద్దేశంతో ఉన్న నేపథ్యంలో గత రెండు సంవత్సరాల నుంచి ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం ప్రభుత్వాలు ఏర్పరిచిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించి పలుమార్లు కలెక్టర్ వారి దృష్టికి తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి దృష్టికి తీసుకువెళ్లిన స్పందించని గంపలగూడెం మండలం తాసిల్దార్ కనుమూరు విఆర్వోలు. ఆ కనుమూరు గ్రామంలో ఎంతోమంది పేద సన్నకారు దళిత రైతులు బాధలు కూడా ఇవే నూతనంగా బాధ్యతలు చేపట్టిన రెవెన్యూ డివిజనల్ అధికారి గంపలగూడెం మండలం రెవెన్యూ పై ఫోకస్ పెట్టి అవసరమైతే కనుమూరు దళిత వాడలోకి వెళ్లి దళిత పేద సన్నకారు రైతుల ఆవేదనను విని నేటి తాసిల్దార్ ఆమెను పక్క దారి పట్టిస్తు దళితుల భూములను అగ్రవర్ణ కబ్జాదారులకు దోచిపెట్టలని చూస్తున్న విఆర్ఓ ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకొని గంపలగూడెం మండల గ్రామాల పరిధిలో ఉన్న పేద సన్నకారు దళిత రైతులకు న్యాయం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని పత్రిక ప్రకటనలో కోరిన హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా.

# గిరిజన హాస్టళ్ల మౌలిక సదుపాయాలపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే ఆదేశం

**మన మహతి న్యూస్ సత్తుపల్లి**



గిరిజన హాస్టళ్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సత్తుపల్లి ఎమ్మెల్యే గిరిజన శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలోని గిరిజన హాస్టళ్లలో విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధి కోసం అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌కు సూచించారు.ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఉప ఇంజనీర్ బాపనయ్య, సహాయ ఇంజనీర్ యశ్వంత్ కలిసి సత్తుపల్లిలోని గిరిజన హాస్టళ్లను హుటాహుటిన సందర్శించారు. ముఖ్యంగా బాలికల హాస్టల్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడి సదుపాయాల పరిస్థితిని సమీక్షించారు.హాస్టళ్లలో ఉన్న లోపాలను గుర్తించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.

